REGD. No. HNL 18 ESTD: 1930 26-4-1991 శుక్రవారం రు. 1-50 లు

# జమీన్‌రైతు

సంపుటి: 62 సంచిక: 17 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

For all types of offset Printing
**Sivaram Offset Printers**
4/95, విజయగోపాలపురం
తడికెలబజారు, నెల్లూరు-524 002
ఫోన్స్ : 26929 ఫ్యాక్టరీ, 28629 ఆఫీసు
24852 ఇల్లు

### ఆఖరుదాకా ఇద్దరు అభ్యర్థులనూ 'అదృశ్యం'లో పెట్టి

# అదురుదెబ్బ కొట్టాడు జనార్దనరెడ్డి!

లోక్‌సభకు అభ్యర్థుల ఎంపికలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి



మాగుంట సుబ్బరామిరెడ్డి

ప్రత్యర్థులను అదురుదెబ్బ కొట్టారు; ఢిల్లీ దర్బారులో పనులు జరిపించుకునే తీరు తనకు వెన్నతో పెట్టిన విద్య అని మరొకసారి నిరూపించారు. నెల్లూరు, ఒంగోలు అభ్యర్థుల మార్పు విషయంలో శ్రీ జనార్దనరెడ్డి రాజకీయ చతురత కొందరి నోళ్ళు మూయిస్తే, మరి కొందరి నోళ్ళు ఆశ్చర్యంతో అట్టే తెరుచుకొని వుండిపోయాయి.

ఢిల్లీ విమానం ఎక్కేవరకు ఈ రెండు సీట్ల విషయంలో తనకు పెద్ద ఆసక్తి లేనట్లు ప్రవర్తించారు. "సిటింగ్ అభ్యర్థులే వుంటే నష్టమేమిటి" అని ఎదురు ప్రశ్నలు వేసి ప్రత్యర్థులను ఏమరుపాటులో పెట్టారు. తీరా రాజీవ్‌గాంధీ సమక్షంలో, జాబితాకు తుదిమెరుగు పెట్టే సమయంలో పాచిక విసిరేసి, అవతలివారికి తమవాదం వినిపించే అవకాశం కూడా లేకుండా చేశారు.

ఒంగోలు సీటుకు శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డిని ప్రతిపాదించడంలోనే జనార్దనరెడ్డి రాజకీయ చాతుర్యం వెల్లడౌతున్నది. ప్రజలు, పాత్రికేయులే కాదు-హైదరాబాదు, ఢిల్లీలలోని కాంగ్రెస్ యోధులకు కూడా చివరినిముషం



తలమీద
మోయలేని బరువే!

వరకు ఈ పేరు తెలియదు. అల్లాఉద్దీన్ అద్భుతదీపం నుంచి అప్పుడే బయటపడ్డట్లు శ్రీ సుబ్బరామిరెడ్డి సాక్షాత్కారంగా ప్రవేశం చేశారు. తనతో వ్యక్తిగత వైరం పెంచుకోవడంతో పాటు నియోజకవర్గంలోని అనుగుల ఎమ్మెల్యేల ఆగ్రహానికి గురైన రాజమోహనరెడ్డికి తలెత్తి చూసే అవకాశం ఇవ్వకుండా చావుదెబ్బ తీసేందుకు ఒక పథకం ప్రకారం ప్రతిపాదించిన అభ్యర్థి ఆయన. బయటకు చెప్పనప్పటికీ ఆరు నెలల పైనుంచి ఈ ప్రయత్నం జరుగుతుంది. ఉన్నతస్థాయిలో చర్చలు, ప్రత్యేక విమానాలలో పెద్ద పెద్దతలల ప్రయాణాలు జోరుగానే జరిగాయి. ఒంగోలులో ఎన్నికల కార్యాలయంకోసం జాడుగిల్లు, టెలిఫోను తీసుకోవడంకూడా నెల క్రితమే జరిగిపోయిందంటే, ఈ నిర్ణయం వెనుక నడిచిన రహస్య కథను అర్థం చేసుకోవచ్చు.

కనీసం జిల్లా ఎమ్మెల్యేలకు కూడా ముఖ్యమంత్రి ఈ పేరును సూచాయగా సైతం



కుమారి కె పద్మశ్రీ

చెప్పలేదు. గతవారం జమీన్‌రైతుద్వారా మాత్రమే శ్రీ సుబ్బరామిరెడ్డి అభ్యర్థిత్వం వార్త పదిమందికీ తెలిసింది. ఆ దశలో

—తరువాయి 6వ పేజీలో

NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS

NCS రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

రోహిణినగర్ (ముత్తుకూరు రోడ్డు), నెల్లూరు-4 (ఆం.ప్ర.)
☎ 23538, 26648

(గత 8 సంవత్సరములుగా తల్లిదండ్రుల విశ్వాసము చూరగొన్న నెల్లూరు సెంట్రల్ స్కూల్ మేనేజిమెంటువారిచే నిర్వహించబడు సంస్థ)

ఇంటర్ సైన్సెస్ మాత్రమే

అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఇంటర్ బోధన, ఎంసెట్ శిక్షణ ఇవ్వబడును.

గ్రూపులు : యం.పి.సి. మరియు బై.పి.సి. మీడియం : ఇంగ్లీషు మరియు తెలుగు

బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదు.

నెల్లూరు పట్టణములో నివసించు విద్యార్థులకు సెమి-రెసిడెన్షియల్ వసతి కలదు.

బస్సు సౌకర్యము బాలికలకు మాత్రమే

1991-92 సం॥ జూనియర్ ఇంటర్‌నందు చేరగోరు
విద్యార్థులకు 1-5-1991 నుండి అప్లికేషన్లు ఇవ్వబడును.

పూర్తి వివరములకొరకు పై అడ్రసులోకాని NCS ఆఫీసు, గాంధీనగర్.
(కో. ఆపరేటివ్ బ్యాంకు వెనుక), నెల్లూరు-1 లో కాని సంప్రదించండి.

# టిక్కెట్లకోసం ఢిల్లీనేతలకు పరువు తాకట్టుపెట్టారు నాయకులు!

''మన వాళ్ళు వట్టి వెధవాయిలోయ్'' అని గిరీశం ఏ ముహూర్తాన అన్నాడోగానీ అది అక్షరాలా నిజమని రుజువుచేసి చూపిస్తున్నారు. ఢిల్లీలో లోక్‌సభ టిక్కెట్ల పైరవీల దాకా సీట్ల ఆశావహులు చేసినట్లు ఇక్కడికి అందిన సమాచారం తెలుపుతోంది. అభ్యర్థుల ఎంపిక రాగం ఢిల్లీకి మారడంతో బోలెడంతా నాయకులు మందీ మార్బలంతో హుటాహుటిన ఢిల్లీకి చేరకొని అధిష్ఠాన వర్గ పెద్దలను బుట్టలో వేసుకునేందుకు అన్ని రకాల వ్యసనాలను రుచి చూపిస్తారట. ఢిల్లీ నుంచి తిరిగివచ్చిన రాష్ట్ర సాంబశివరావు గుంటూరు సీటుకోసం తెగ ప్రయత్నాలు చేస్తున్నాడు. వరంగల్‌కు చెందిన మంగళాదేవికి హస్త కొండ టిక్కెట్టు ఇప్పిస్తానని ఢిల్లీలో ఆమెను వెంటేసుకొని తిరుగుతున్నారట. మహబూబ్‌నగర్ సీటుకోసం ప్రయత్నిస్తున్న పి.సి.సి. జాయింట్ సెక్రటరీ జానీదాస్ ఒక మహిళా బృందంతో ఢిల్లీలో తిష్టవేశారట. గంగాభవానీ, నర్సాపూర్ టికెట్టు కోసం తెగ పైరవీలు చేసిందట. కాంగ్రెస్ మహిళా విభాగానికి చెందిన ప్రభావతి గుంటూరు టిక్కెట్టు కోసం శతవిధాలా తున్నా తాల్చారంటేస్తూ గడిపారంటే రాష్ట్రంలో కాంగ్రెస్ విజయావకాశాలను మట్టికరిపించడం కాక మరేమిటి?

## కాంగ్రెస్ అసమ్మతిపైనే 'దేశం' ఆశలు

'సొంత బలం లేకపోతే ఎదుటివాడి బలం' మీద గెలవమని వెనకటి కెవడో'' అన్నట్లు ప్రస్తుతం తెలుగుదేశం కూడా ఇదే బాటలో నడుస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో 36 స్థానాలకు పోటీ చేసిన తెలుగుదేశం దాదాపు కన్నుల గొట్టబోయి కేవలం రెండుస్థానాలను మాత్రం దక్కించుకోగల్గింది ఈసారికూడా తెలుగుదేశం 36 స్థానాలకు పోటీచేయాలని నిర్ణయించింది ఇప్పుడుకూడా గత ఎన్నికల పరిస్థితే ఎదురైతే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి నూకలు చెల్లినట్లే అందుకే మడి గట్టుకొని కూర్చోకుండా మాజీ కాంగ్రెస్ వాదుల్నీ, కాంగ్రెస్ పార్టీలోని అసమ్మతి వాదుల్నీ మచ్చికచేసుకొని, కాంగ్రెస్ కన్నును కాంగ్రెస్ వేళ్ళతోనే పొడవాలన్న' రాజకీయ రణనీతిని తెలుగుదేశం నాయకులు అనుసరిస్తున్నారు. టిక్కెట్టు కోసం ఆశించి భంగపడిన కాంగ్రెస్ అభ్యర్థులను దువ్వుతున్నారు. కర్నూలు లోక్‌సభ అభ్యర్థిపై కోట్ల విజయభాస్కర రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే మాజీమంత్రి శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి తన ఇంట్లో క్యాంప్ నడుపుతున్నాడు.

—కొరవ 7వ పేజీలో

## * హైదరాబాదు వార్తలు విశేషాలు *

మంత్రులు ఇద్దరు ఈ విషయాలు చెప్పి ముక్కుమీద వేలేసుకుంటున్నారు. అంధ్ర రాష్ట్రం నుంచి ఎవరైనా వస్తున్నారంటే ఏ.ఐ.సి.సి పెద్దలకు నోరూరుతోందట. టిక్కెట్లు ఆశిస్తున్నవారు ఆంధ్రాభవన్‌లో, హోటళ్ళలో బసచేసి 'దుకాణాలు' తెరిచారట. ఎవరికి ఏది కావాలో అది సరఫరా చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశారట. ఈ టికెట్ల కేటాయింపు మరో వారం రోజులు వాయిదాపడితే బాగున్ను అని ఒక ఏ ఐ సి.సి. సభ్యుడు వ్యాఖ్యానించాడంటే మనవాళ్ళ భాగోతం ఎంతదాకా పోయిందో అర్థంచేసుకోవచ్చు.

గుంటూరు జిల్లాకు చెందిన రాయపాటి ప్రయత్నంచేసి వచ్చింది.

పార్టీ సబ్‌కమిటీ సమావేశానికి హాజరయ్యేందుకు ఢిల్లీకి వెళ్ళిన ముఖ్యమంత్రికి ఇక్కడా పెద్ద తలనొప్పి కలిగించిందట ఇలావుండగా పి. సి. సి అధ్యక్షుడు ముఖ్యమంత్రి అభ్యర్థుల ఎంపికలో బాగా వాదులాడుకున్నట్లు ఢిల్లీ పత్రికలు టైమ్స్ ఆఫ్ ఇండియా, హిందూస్తాన్ టైమ్స్ ప్రముఖంగా వార్తలు ప్రచురించాయి. ముఖ్యమంత్రి, పి సి సి అధ్యక్షుడు కనీసం ఎదురుపడటానికి కూడా ఇష్టపడటంలేదని ఆ పత్రికలు రాశాయి ఢిల్లీ పెద్దలు మాత్రం వాదులాటలు తెగనివ్వకుండా వినోదిస్తున్నారు. నామినేషన్ల గడువు దగ్గరపడు

# పినాకి శరం

## ధన రాజకీయమా!

ధన రాజకీయమా! నీకు నేను జోహార్లు చెప్పలేకపోతున్నాను; జేజేలు కొట్టలేకపోతున్నాను; శభాష్ అనలేకపోతున్నాను; జోహారం అంటూ వంగివంగి సలాం చేయలేకపోతున్నాను; జీహుజూర్ అని వినయవిధేయతతో పలకలేకపోతున్నాను; బహుపరాక్ అంటూ వందిమాగధం చేయలేకపోతున్నాను; ఇంద్రుడు చంద్రుడు సకలగుణ సంపన్నుడు అంటూ స్తోత్రపాఠం వల్లించలేకపోతున్నాను; బ్రహ్మాండమని బాకా ఊదలేకపోతున్నాను; అడుగులకు మడుగులొత్తలేకపోతున్నాను; పత్ర పుష్పాలు పట్టలేకపోతున్నాను, వింజామరలు వీచలేకపోతున్నాను; బాజా భజంత్రీలు వాయించలేకపోతున్నాను; చేయెత్తి నమస్కరించలేకపోతున్నాను; పాదాభివందనం చేయలేకపోతున్నాను; వినయవిధేయతలు ప్రదర్శించలేకపోతున్నాను పొగరుతో అనడంకాదు; అహం, అసహనం, అసూయ అంతకంటే కానే కాదు— పుట్టి పెరిగిన రాజకీయ వాతావరణం అటువంటిది!

నువ్వు ఏమైనా చేయగలవు; ఏమైనా కానివ్వగలవు; ఎవర్నయినా కొనగలవు; విరోధిని హితుణ్ణి చేసుకోగలవు శత్రువును మిత్రుణ్ణి గావించుకోగలవు; అవమానించగలవు, అవసరమైనపుడు ఆప్తుల్ని చేసుకోగలవు; వ్యతిరేకుని పతనంగావించగలవు, అనుకూలుణ్ణి అందలం ఎక్కించగలవు; పైనున్నవాణ్ణి క్రిందకులాగగలవు, క్రిందున్నవాణ్ణి పైకిఎక్కించగలవు; రాజ్యం నీది, రాజకీయవాదులు నీవారు, నీమాటే వేదవాక్కు. నీవాడే రాజు నువ్వే సత్యం నిత్యం నిజం సర్వస్వం; నీ ముందు విలువలు వ్యక్తిత్వాలు, పదవులు హోదాలు, అధికారాలు అంతస్తులు చట్టాలు శాసనాలు, నియమాలు శేషాలు అన్నీ దాసోహమే! నీ ముందు ప్రజాస్వామ్యం ఒక మిథ్య. ప్రజలొక మిథ్య. ఎన్నికలొక మిథ్య, ఓటొక మిథ్య— ఇవన్నీ నీ కొనుగోలు వస్తువులే! ప్రజలు నువ్వే, ఎన్నికలు నువ్వే, అభ్యర్థులు నువ్వే, ఫలితం నువ్వే, ప్రత్యర్థులూ నువ్వే, ప్రభుత్వమూ నువ్వే, రాజ్యం నీదే, అనుభవమూ నీదే. ధనరాజకీయమా! నీ వైభవం ఎంత కాలమో, నీ పెత్తనం ఎంతకాలమో, నీ చెలాయింపు ఎంతకాలమో, నీ భోగం ఎంత కాలమో, నీ రాజ్యంపు ఎంతకాలమో, నీ పూజింపు ఎంతకాలమో, నీ జీవితమెంత కాలమో—కానివ్వు! కానివ్వు!!

ఇది నా ప్రార్థన కాదు, నా గోడూకాదు— ఒక మధ్యతరగతి మేధావి ఆవేదన ఆక్రందన!

### ఎలక్షన్ ప్రచారానికి హెలికాప్టర్లయితే?

ఈసారి ఎన్నికల ప్రచారం ఎట్లా వుండబోతుంది అనుకుంటే నా వూహకు చిత్రవిచిత్రమైన ఆలోచనలు కలుగుతున్నాయి. ఈసారి పార్లమెంటు పోటీలు సామాన్యంగా వుండవు; అభ్యర్థులూ అసామాన్యులు. ఎలక్షన్ ఖర్చు వేలనుండి లక్షలకు, లక్షలనుండి కోట్లకు ఎగిరి గంతువేసివుంది దర్జాకాదు వందలకొలది కార్లు రథితర వాహనాలు కావాలి; కోట్లకొద్దీ

—కొరవ 7 పేజీలో


## •• సంస్మరణ



పూజ్యులు మా తండ్రి

**వల్లపు రెడ్డి సుబ్బరామ రెడ్డి గారి**

**సప్తమ వర్థంతి 26-4-91 తేది**

ఆ కీర్తిమూర్తిని సంస్మరిస్తూ

నివాళి అర్పిస్తున్నాము

కుమారులు
మరియు కుటుంబసభ్యులు

# నెల్లూరు నుంచి ఢిల్లీ
## విమర్శకుడు

### విక్రమార్కుడే!

ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డి రాజకీయాల్లో పట్టువిడవని విక్రమార్కుడని మరోసారి రుజువు చేసుకున్నాడు ఎంత శ్రమైనా, ఎంత కష్టమైనా, ఎన్నిపాట్లు పడవలసివచ్చినా, ఎందరిని ఎన్ని విధాలుగా ప్రసన్నం చేసుకోవలసివచ్చినా అనుకొన్నదని సాధించడం రాజకీయవాదిగా జనార్దనరెడ్డి విలక్షణాల్లో ఒకటి. అనేకులతో ఎంతటి విరోధితోనైనా, ఎంతటి శత్రువుతోనైనా, ఎంతటి పగవాడితోనైనా అవసరమైతే, మనసువిడిచే స్నేహపూరితమైన మమేకంగా వ్యవహరించే సుస్వభావమూవుంది. ఎన్ని శక్తులు అడ్డు పడినా, పాతాళానికి త్రొక్కాలని ఎందరు ఎంతగా ప్రయత్నించినా రాజకీయాల్లో ఉన్నతస్థితి నందుకోడానికి జనార్దనరెడ్డిలోని ఈ పట్టువిడుపుల స్వభావమే కారణం.

ఒంగోలు, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థుల మార్పులో జనార్దనరెడ్డి తన శక్తి యుక్తులన్నిటినీ ధారబోసి విజయుడని పించుకున్నాడు. పగ సాధింపు సమర్థనీయమా అనేది ప్రశ్న. కాని శత్రువును ఉపేక్షించి వదలడం రాజకీయవాదికి అనర్హతేకాదు, అసమర్థత కూడా అవుతుంది! జనార్దనరెడ్డి స్వభావం తెలియక, హృదయం ఎరుగక, ఆయన్ను అర్థంచేసుకోలేక సువర్ణమైన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. జనార్దనరెడ్డి ప్రోత్సాహంతో రాజకీయాలలోకివచ్చిన రాజమోహనరెడ్డి-జనార్దనరెడ్డికే వ్యతిరేకి కావడమేకాదు, తన నియోజకవర్గంలోని శాసన సభ్యులను సైతం దూరం చేసుకోవడంలోనే అతను ఎంత అలౌకిక రాజకీయవాదో బయటపడుతుంది. ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తిని కలుసుకోవడమే నామోషీ అనుకునే అహంభావిని ముద్దుపెట్టుకోలేదని ముఖ్యమంత్రిని మాత్రం ఎట్లా నిందించగలం? "సెంక్షన్‌లో ఎలక్షన్‌లో మీసహకారం కావాలి" అని ఢిల్లీలో వాడినమాటను ముందుగా ఒంగోలు, హైదరాబాదుల్లో అడిగివుంటే ఎట్లా వుండేది? శాసనసభ్యులనుకూడా అనుకూలం చేసుకోడానికి ప్రయత్నించివుంటే ఎంతబాగుండేది!? ఒక్కమాటలో చెప్పాలంటే రాజమోహనరెడ్డి రాజకీయవాదికాదు అనుకోవాలి!

పుచ్చలపల్లి పెంచలయ్యకు సంబంధించి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డికోటి ఎదిగాడు, ఆయనతోటే మునిగాడు. అందువల్ల చింతేలేదు!

ఇంతకూ చెప్పవచ్చేది- చెప్పి చెప్పేదీ యదంలో జనార్దనరెడ్డి ఎంతమొనగాడో ఇప్పుడేకాదు గతంలోకూడా అనేకసార్లు రుజువుచేసుకొన్నాడు. 1978 లో చెన్నారెడ్డి క్రింద రెవిన్యూమంత్రిగా తాను తప్ప మరొకమంత్రి జిల్లాలో అడుగుపెట్టకుండా చేసుకున్నాడుజనార్దనరెడ్డి. జనార్దనరెడ్డిని మంత్రిగా తీసుకోకుండడానికి బద్ధవిరోధులైన అంజయ్య, భాస్కరరెడ్డిగారల తరంకాలేదు; రాష్ట్రంలో అనివార్యపురాజకీయ నాయకుడుగా ఆయనకు సుస్థిరస్థానం కల్పించవలసివచ్చింది. కాంగ్రెస్‌లోని అన్ని వర్గాలను సంఘటింపరచి బిందుల వినోదాలతో వేమారెడ్డి రామచంద్రారెడ్డినిసులభంగా ఎం. ఎల్. సి గా ఎన్నిక చేయడంలో జనార్దనరెడ్డి రాజకీయ చతురత వెల్లడైంది 1988 శాసనసభ అభ్యర్థిత్వాలకు సంబంధించి కాంగ్రెస్‌లోని తన ప్రత్యర్థులకు గీపెట్టినా ఒక్కఅభ్యర్థిత్వం దక్కకుండా చేసుకోగలిగాడు జి.ప్రవ. చేర్మెన్ అభ్యర్థిత్వంలో, మండల అధ్యక్షుల అభ్యర్థిత్వాల్లో తన వ్యతిరేకి అయిన పిసిసి అధ్యక్షుడు శ్రీ వెంగళరావుచేత తన అభ్యర్థులను సెలక్టు చేయించుకోగలిగాడు ప్రతికూలశక్తుల ప్రతిఘటనమధ్య ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షస్థానాన్ని పొందగలిగాడు విభ్రాంతంకు నిరాశ్వాసపడక చివరకు ముఖ్యమంత్రిత్వం సాధించుకో గలిగాడు. చివరగా— రాజకీయ పరమపద సోపానపటంలో తన జీవిత విరోధియైన నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి పాము నోట్లో పడేట్లు చేయగలిగాడు!

వీటి మంచిచెడ్డలను గూర్చి వితర్కించడం, సమర్థించడం, ఖండించడం మా వుద్దేశ్యంకాదు రాజకీయాలలో జనార్దనరెడ్డి ఎంత అజేయుడో, అరివీరభయంకరుడో తెలియజేసే సంఘటనలను వివరించడమే!

### గాలి నాయుడుగారి నీచపు విమర్శ

తెలుగుదేశం మాజీమంత్రి. పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ గాలిముద్దుకృష్ణమ నాయుడు మొన్న సూళ్ళూరుపేటలో ముఖ్యమంత్రి జనార్దనరెడ్డి సతీమణి శ్రీమతి రాజ్యలక్ష్మమ్మ పర్యటనను ప్రస్తావించి చేసిన విమర్శ ఆక్షేపణీయంగా, అనారోగ్యంగావుంది. ఆమెను షోంటాటలు సతితో పోల్చడం పరమనీచంగా వుంది రాజకీయ దుష్ప్రవర్తనకైనా ఒక

—కొరవ 8వ పేజీలో

# కాంగ్రెస్‌పై కోపంతో బిజెపితో స్నేహం?

ఎన్నికల సమయం లో కాంగ్రెస్‌పార్టీకి నష్టదాయకంగా వ్యాఖ్యలు గుప్పిస్తున్న శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి వైఖరిపై అధిష్టానవర్గం ఆగ్రహంతో మండిపడుతున్నది. మొన్న. 28 తేది ఉదయం శీనయ్యకు ఢిల్లీకి రమ్మని వర్తమానం అందింది. నెల్లూరు టికెట్ కు సంబంధించి చర్చలకోసమే తనను పిలుస్తున్నారని చెప్పి, ఆఘమేఘాలమీద ఢిల్లీకి వెళ్ళిన శీనయ్యకు; అక్కడ రాజీవ్‌గాంధీ పి.ఎ శ్రీ జార్జి, రావుబురచల్లగాచెప్పినట్లు, శ్రమశిక్షా సంఘం చేర్మన్ శ్రీమతి మరగతం చంద్రశేఖర్‌ను కలవమని సలహాఇచ్చాడు

ఈ వార్తతోనే సగం ఊపిరి పోయిన శీనయ్యకు, మరగతం చంద్రశేఖర్ దగ్గర మరింత అవమానం ఎదురైంది కారణం లేకుండా రహితంగా ముఖ్యమంత్రిపై ప్రకటనలు చేసినందుకు చీవాట్లు పెట్టడంతోపాటు ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని నోరుమూసుకోకుంటే క్రమశిక్షణచర్య తీసుకోవలసి వుంటుందని హెచ్చరించిందట తను చెప్పే విషయం సైతం విన్పించుకోవడానికి ఆమె అంగీకరించక, "ఇకరాజు వెళ్ళండి" అనడంతో శీనయ్య కుపితమనస్కుడై బయటకు వచ్చేశాడు.

రాజీవ్ గాంధీని కలుసుకొని, జనార్దనరెడ్డిపై ఆరోపణలు చేయడానికి ఆయన

> నల్లపరెడ్డి శీనయ్య
> రాజకీయ దిగజారుడికి
> మరొక నిదర్శనం!

చేసిన ప్రయత్నమూ ఫలించలేదు ఆయనకు ఇంటర్వ్యూ ఇవ్వడానికి రాజీవ్ ఇష్టపడలేదు.

శీనయ్యమీద క్రమశిక్షణాచర్య తీసుకోవాలని పిసిసి నేత శ్రీ హనుమంతరావుతో సహా పలువురు రాష్ట్ర నాయకులు ఢిల్లీ పెద్దలకు సలహా ఇస్తున్నారు. ఇంకొక ప్రక్క జనార్దనరెడ్డి మాత్రం ఈ సంఘటనంపై జాలిని చూపించారు. వివేకులు కోసవప్పుడు "మేమిద్దరం స్నేహితులం, మామధ్య ఎటువంటి గొడవలూ లేవు" అని పెద్దమనసుతో ప్రకటించేసి, హుందాగా వ్యవహరిస్తున్నారు. కాగలకార్యం గంధర్వులు నెరవేరుస్తున్నప్పుడు కష్టం ఎందుకు?

### బిజెపికి మద్దతు?

నెల్లూరు టిక్కెట్ తన అనుంగు అనుచరుడికి దొరకకపోవడంతో, తన సత్తా చూపించడానికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి సిద్ధపడుతున్నట్లు తెలుస్తున్నది. అయితే నేరుగా తెలుగుదేశానికి మద్దతునిచ్చే ధైర్యం లేదుకాబట్టి, లోపాయికారీగా బిజెపి అభ్యర్థిని బలపరచాలని ఆయన నిర్ణయించుకున్నట్లున్నాడు. గూడూరు డివిజన్ మొత్తంమీద బిజెపికి మెజారిటీ తెచ్చి చూపిస్తానని వెంకయ్యనాయుడికి హామీ ఇచ్చాడట.

ఈ ముసుగులో గుద్దులాటలెందుకంటే, నేరుగా బిజెపిలో చేరిపోతే పోలేదా? ★

ఎందరో ధనవంతులు – కొందరికే మంచి మనసు వుంటుంది.
డబ్బుచాలామంది సంపాదించగలరు-కానీకొందరే దానినిసద్వినియోగం చేయగలరు.
తాము ఎదుగుతూ, తమతోపాటు పదిమందీ ఎదగాలని ఆకాంక్షించే భాగ్యవంతులు
బహు అరుదు. ఈ అపురూప సుగుణం కలిగిన మాగుంట సోదరత్రయంలో అగ్రజుడు

**శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి**

ఇంతకాలం రాజకీయరంగంలో తెరవెనుక వుండిన వీరు, తెరముందుకు వచ్చి
రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఒంగోలు పార్లమెంటరీ
నియోజకవర్గంనుండి పోటీచేయుటకై నామినేషన్ దాఖలు
చేస్తున్న శుభసందర్భంలో వారికి దిగ్విజయం
చేకూరాలని కోరుకుంటున్నాము.

సమ్‌థింగ్ స్పెషల్
పినాకిని సూపర్ మార్కెట్
నెల్లూరు

శ్రీశక్తి ఆగ్రో ఆయిల్స్ ప్రై. లి.
పొట్టిపాళెం
నరసింహస్వామికొండ రోడ్, నెల్లూరు.

# తల్లికికూడా చెప్పకుండా పెళ్లి చేసుకున్నదట అశ్విని!

ఒక సినీయాస్టాదియో అధినేతను వివాహం చేసుకుందన్న వార్త తెలిశాక నటి అశ్వినికి శుభాకాంక్షలు అందజేయడానికి మద్రాసు మంగళాపురంలోని ఆమె ఇంటికి వెళ్ళినప్పుడు, వాళ్ళకు ఎదురైనది కన్నీళ్ళతో ఆమె తల్లి. "అది ఫలానావాడిని పెళ్ళి చేసుకుంటానని ముందుగా నాతో చెప్తే, వద్దంటానా! పేపర్ చూశాకే నాకీ విషయం తెలిసింది. షాపింగ్‌కు వెళ్ళొస్తానమ్మా అని చెప్పి వెళ్ళింది; అదేపోత; మళ్ళీ తిరిగిరాలేదు. ఏమైందోనని గాభరాపడి, పోలీస్ కంప్లయింట్ ఇవ్వాలనుకున్నా కూడా. మర్నాటి ఉదయం దినపత్రికలు చూశాక నాగుండె కుదుటపడింది. ఎక్కడో ఒక చోట అమ్మాయి క్షేమంగా వుంది. అంతేచాలు. అయినా, చెప్పా పెట్టకుండా ఇంట్లోంచి పారిపోయి గుట్టుగా పెళ్ళి చేసుకోవలసిన కర్మ అమ్మాయికేం పట్టింది? దాని పెళ్ళి ఎంత వైభవంగా జరగాలి!" అని విలపించింది తల్లి.

ఆ పెళ్ళికి ఎవరికీ ఆహ్వానాలు లేవు. పత్రికా కార్యాలయాలకు మాత్రం ఎవరో ఒకబ్బాయి వివాహ సందర్భంలో తీయించుకున్న ఫోటోలను, వివరాలను ఇచ్చేసి వెళ్ళిపోయాడు అంతే. ఇంతకీ అమ్మాయి పెళ్ళి విషయం పత్రికలు చూస్తేగాని తెలిసే పరిస్థితి ఏర్పడింది కాక తల్లికి

### బి. జె. పి. లో తెలుగునటులు

ఏప్రెల్ 17న హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు మురళీమనోహర్ జోషి సమక్షంలో నటులు గిరిబాబు శివకృష్ణ ఆ పార్టీలో చేరారు. ఇందువల్ల ఆ పార్టీకిగాని, పరిశ్రమకిగాని ఒరిగేది ఏమీ లేదని కొందరు చిత్రప్రముఖుల వ్యాఖ్య.

### తమిళ "విశ్వామిత్ర"కు కరుణానిధి మాటలు లేవు

"విశ్వామిత్ర" తమిళ వెర్షన్‌కు, మాజీ తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి మాటలు వ్రాస్తారని తమిళ నిర్మాత ఏకనాథ్ తెలిపారు. సంభాషణలను కూర్చమని కరుణానిధికి ఎన్. టి. ఆర్. ఫోన్ చేశారట కూడా. చివరినిమిషాన ఏమైందో కరుణానిధి మాటలు రాయలేదు. ఆ చిత్రం ఏప్రెల్ 19న విడుదలవలేదు కూడా. 26న విడుదలవుతుందనుకుంటున్నారు.

### భాగ్యశ్రీని తొలగించిన కృష్ణ

"నవవసంతం" చిత్రాన్ని పద్మాలయా వారు హిందీలో నిర్మిస్తూ, భాగ్యశ్రీని నాయికగా బుక్ చేశారు. ఆమె తన భర్తకు కూడా ఒక వేషం ఇవ్వాలంది. సరేనని ఓ వేషమిస్తే, "అది మరీ చిన్నపాత్ర. కాస్త పెద్దపాత్రగా మలచండి," అందట. దానితో కృష్ణకు విసుగెత్తిపోయి, భాగ్యశ్రీని తొలగించి, ఆమె స్థానంలో జూహీ చావ్లాను బుక్ చేశారు.

### మేనెలలో "తొలిపొద్దు"

పి. చంద్రశేఖర్ రెడ్డి దర్శకత్వం వహించిన "తొలిపొద్దు" చిత్రం 'మే'నెలాఖరుగా విడుదలవుతుంది. మాదాల రంగారావు, రమాప్రభ, రేణు, సుమిత్ర, వినోద్‌బాల, వేలు, ప్రసాద్‌రెడ్డి, మధు, మాకినేని రమణయ్య, డాక్టర్ సురేంద్ర, వినోద్‌బాబు, రామకోటయ్య, మల్లారెడ్డి, వి. టి. శర్మ నటించారు.

## మద్రాసు సినిమా వార్తలు

### ఎన్. టి.ఆర్. ద్వంద్వవైఖరి

"విశ్వామిత్ర" ప్రీమియర్ షో అనంతరం ఎన్. టి. ఆర్. విలేకరులను ఉద్దేశించి, "విశ్వామిత్రుడు దళితులకు పూర్తి సౌఖ్యాలు రుచిచూపించాడు. దేవతలకంటే మానవులు ఏమాత్రం తీసిపోరని నిరూపించాడు. అగ్రవర్ణాల స్వార్థాన్ని ఆనాడే వేలెత్తిచూపించాడు. భారతీయసంస్కృతి, వికాస విధానాన్ని ప్రజలకు తెలియజేయాలన్నదే నా తపన, అన్నారు. ఒక విలేకరి ప్రశ్నకు జవాబుగా "ప్రజలకు ఏమీ తెలియదు. మేమే ప్రజలకు పాఠాలు నేర్పుతాం అని పించుకుంటే అది పొరపాటు." అన్నాడు. అలాంటప్పుడు ప్రజలకు విశ్వామిత్రుని గురించి తెలియజేయడానికి ఎన్. టి. ఆర్. తపన ఎందుకో. ఇంతకీ ఈ చిత్రం భారతీయ సంస్కృతి వికాసవిధానాన్ని చాటిచెప్పడానికి నిర్మించబడిందా. లేక, మహిళా శిశుసంక్షేమ కేంద్రాలను ఏర్పాటుచేయడానికి నిర్మించబడిందా? ఈ విషయం ఆ చిత్రాన్ని ఎంతో సహనంతో చూసిన విలేకరులకు బోధపడక తికమకలు పడ్డారు.

### "పీపుల్స్ ఎన్‌కౌంటర్" చిత్రానికి ప్రతిఘటన

నాలుగువారాలకుపైగా వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలలో ప్రదర్శింపబడుతున్న రామోజీరావు చిత్రం 'పీపుల్స్ ఎన్‌కౌంటర్'ని నిషేధించినట్లు, ఇక ప్రదర్శింపబడకూడదనీ నక్సలైట్లు హెచ్చరిక చేయడమే కాకుండా వరంగల్ జెమినీ థియేటర్‌కు కొంతమంది రాడికల్స్ వచ్చి బలవంతంగా ఫిలిం డబ్బాలను తిప్పివంపేలా చూడడం చిత్రపరిశ్రమలో పలువురిని దిగ్భ్రాంతి పరిచింది. మంచిర్యాలలో ఈ చిత్ర ప్రదర్శనను మధ్యలో ఆపుచేయించి, ఫిలిం బాక్సులను రాడికల్స్ తగలబెట్టారు కూడా.

### స్వయంకృతాపరాధం

ప్రభుత్వం ఒకవంక నిర్మాతలకు వరాలిస్తే మరోవంక నిర్మాణవ్యయం అన్ని వట్లాకోనూ విపరీతంగా పెరిగిపోయింది. లాబ్‌నుంచి నిర్మాతలకు ఇదివరకున్న ఋణ సదుపాయం ఇప్పుడులేదు. ఇలా వ్యయప్రయాసలతోపాటు అదనపు భారాన్ని మోయవలసిన పరిస్థితి ఏర్పడింది నిర్మాతలకు. సినిమా టిక్కెట్ల రేట్లు పెంచడంమూలంగా థియేటర్లకు వెళ్ళడానికి సగటు ప్రేక్షకుడు జంకేటట్లుండే సమయం ఏర్పడింది. పైగా, కొన్ని థియేటర్లలో కూల్‌డ్రింకును బలవంతాపాయలకు అమ్ముతున్నారట. సినిమా మళ్ళీచూసే రిపీట్ ఆడియన్స్ తగ్గేమాట అటుంచితే అసలు సినిమాచూసే ప్రేక్షకుల సంఖ్య అంతకంతకు తగ్గిపోతుందేమోననే భయం కొందర్ని ఆవహించకపోలేదు.

### దాసరికి ఉపేంద్ర ఫోన్

దాసరి 'విశ్వామిత్ర' టెలి సీరియల్ ప్రసారమవుతున్నప్పుడు ఒకరోజు

—కొరవ 11వ పేజీలో

### రాజశేఖర్ జీవితల వివాహం జులైలో

ఎన్నాళ్ళతో తన జీవిత భాగస్వామిని అయినా జూలై 14న వారు శాస్త్రోక్తంగా దంపతులు అవబోతున్నట్లు డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. 'మగాడు' చిత్రానికి స్క్రిప్ట్ రాసిన జీవిత, డాక్టర్ రాజశేఖర్ హీరోగా నటించే జనరల్ క్రియేషన్స్ చిత్రానికి కథ, స్క్రిప్ట్ సమకూర్చారు. వి. శివలాలాచార్య దర్శకత్వం వహించే 'జై భజరంగబలి' చిత్రంలో శ్రీరాముడుగా రాజశేఖర్, సీతగా జీవిత నటించనున్నారు. ఈ చిత్రం కోసం రాజశేఖర్ తనమీసాలను త్యాగంచేయవలసివచ్చింది. ఇటువైన చరిత్రాత్మక పాత్రలుకూడా ధరిస్తానని రాజశేఖర్ అన్నాడు.



## ఇంగ్లీషు దయ్యానికి తెలుగు మాటలు నేర్పారు

# ఆత్మబంధం

ఒక "దయ్యం" కథ ఆయువుపట్టుగా "ఆత్మబంధం" చిత్రం తయారైంది. మామూలు దయ్యాలు, భూతాల్లాగా ఈ దయ్యం భయాన్ని సృష్టించదు. వినోదాన్ని కల్పిస్తుంది. తాను బ్రతికుండగా తాను కోరిన మనుషులను కాపాడలేకపోయిన చింతతో ఈ దయ్యం ఎన్నో అభూతకల్పనలను కల్పించి చిక్కులిహాస్యం అందిస్తుంది. దర్శకుడు సునీల్‌వర్మ ఈ దయ్యం పాత్రను ఆకర్షణీయంగా మలిచారు. ఈ దయ్యం కనిపించిన దృశ్యాలనంతా కొత్త పోకడలో రూపొందించారు. ఈ పాత్రను వినోదప్రధానం చేశారు. సునీల్‌వర్మ దర్శకత్వంలోని నైపుణ్యంతో పాటు అజయ్ విన్సెంట్ ట్రిక్ ఫోటోగ్రఫీ ఈ దయ్యం వింత చేష్టలకు జీవం పోసి, హాస్యాన్ని పెంచి, ప్రేక్షకులను ఆకట్టుకునేట్టు చేసింది.

ఇంత హాస్యాన్ని రంగరించుకొని వినోదప్రధానంగా రూపొందిన ఈ "దయ్యం" ఎవరైంది తెలుసుకోవడం అవ

> **చిత్ర సమీక్ష**
> **గ్రిద్దలూరు గోపాలరావు**

సరం. ఇది ఒక మగదయ్యం. పూర్వజన్మలో ఇది శ్రీరాం (సుమన్) అనే ఒక మంచిమనిషి. గోపాల్ (చిన్న) అనే దుర్మార్గుడిచేత చంపబడతాడు. అతని ఆత్మ దయ్యంగా మారుతుంది. ఈ దయ్యం ఎదురుగా ఒకచోట కూర్చోదు. తన ఆత్మబంధమైన తన భార్య శైలజను (లిజి) తన బిడ్డను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తుంది. అదనుచూచి తనను చంపిన గోపాల్‌పై పగ సాధించేందుకు సన్నద్ధమవుతుంది. ఇందుకు భూతరాజు అనే భూత మాంత్రికుడి (సత్యనారాయణ) సహాయం పొందుతుంది. తనను చంపిన గోపాల్‌ను అతని అనుచరుడైన సమాధుల సత్యాన్ని (కోట శ్రీనివాసరావు) అంతంచేసి, తన భార్యాబిడ్డలను భూతరాజుకు అప్పగించి అదృశ్యమవుతుంది దయ్యం.

ఒక దయ్యం, హీరోగా సాగిన ఈ చిత్రకథ కొత్త పోకడలో వుంది. ఆ పాత్రను నడిపిన విధానంలోనే వైవిధ్యం వుంది. బాగా హాస్యం రంగరించుకుంది. ప్రేక్షకులను ఆకట్టుకుంది శ్రీరాం మనిషిగా వున్నప్పుడు, దయ్యంగా మారినప్పుడు ఈ రెండిటినీ సుమన్ జనరంజకంగా పోషించాడు. అంతా బాగానేవుంది కాని ఇందులో బాధకలిగించే ఒక విషయముంది. అదేమంటే ఈ కథ "ఘోస్ట్" (దయ్యం) అనే ఆంగ్ల చిత్రకథకు కాపీ. ఘోస్ట్' ఆంగ్ల చిత్రం కనక వర్షం కురిపించింది. ఈ ఆంగ్ల చిత్ర కథను కాపీకొట్టి "ఆత్మబంధం" చిత్రం కథ తాను వ్రాసినట్టు టైటిల్స్‌లో పేరు వేసుకున్న సత్యానంద్ సాహసం ఏమని వర్ణించాలి. ఆంగ్లచిత్రంలోని రాలాపాత్ర లను యథాతథంగా ఈ చిత్రంలో ఉంచేశాడు. సినిమా రంగంలో కథాచౌర్యం మామూలేనని సరిపెట్టుకో వల్సిందేనా!

భూతరాజుగా సత్యనారాయణ హాస్యంతో బాగా నవ్వించాడు. సమాధుల సత్యంగా కోట శ్రీనివాసరావు కూడా మంచి హాస్యం సృష్టించాడు. భూతరాజు, సమాధుల సత్యం పాత్రలు ప్రేక్షకులకు జ్ఞాపకం వుండేవి. గోపాల్ పాత్రలో చిన్నా చురుకైన విలనీ చూపాడు. లిజీ తన చిన్నకైలజ పాత్రలో చలాకీగా కనిపించింది.

సత్యానంద్ మాటలు, సీతారామశాస్త్రి పాటలు బాగున్నాయి. తికాజీ పాటలకు మంచిబాణీలు అమర్చటమే కాక, దయ్యం కనిపించిన దృశ్యాల్లో బలమైన నేపథ్య సంగీతం కూర్చాడు. ★

## సినిమా

(9 వ పేజీ తరువ)

ఉపేంద్ర హఠాత్తుగా దాసరి నారాయణరావుకి ఫోన్ చేసి, 'ఇంకా కొన్ని ఎపిసోడ్స్ మిగిలివున్నా ఫరవాలేదు ఆ సీరియల్‌ను అంతటితో ఆపేయండి'' అన్నారట. దాంతో దాసరి అర్థాంతరంగా ముగించక తప్పలేదు. ఆ తర్వాత ప్రభుత్వం మారినప్పుడు 'మీరు దరఖాస్తు పెట్టుకుంటే ఆ మిగతాభాగానికి అనుమతి ఇస్తాం'' అని ఉత్తరం వచ్చిందట. కాని అంతగా ఫ్ తర్వాత మళ్ళీ మూడ్ లేయడానికి దాసరికి మనసొప్పలేదట. ఇప్పుడు ఆయన వీడియో కేసెట్స్‌గా విడుదల చేస్తున్న 'విశ్వామిత్ర'లో ఆ మిగతా పది భాగాలు వుంటాయట.

### మే 28 న "మధురానగరిలో...."

''ఏప్రిల్‌లోనే విడుదల చేయాలను కున్నాం. మార్చికే ఎడిటింగ్ ముగించాం. డబ్బింగ్ థియేటర్ హైదరాబాద్ లో దొరక్క 20 రోజులు వేచిఉన్నాం. హైదరాబాద్‌లో పూర్తిగా థియేటర్స్ ఏర్పడే వరకు మద్రాసులో డబ్బింగ్ చేసు కునేలా నిబంధనను సడలిస్తే, ఎంతో మేలుగా ఉంటుంది,'' అన్నారు కట్టుదిట్టమైన ప్లానింగ్‌తో వరుసగా సూపర్ హిట్ చిత్రాలు నిర్మించిన ఎస్. గోపాల రెడ్డి. కోడి రామకృష్ణ దర్శకత్వంలో తయారైన ఈయన లాజా చిత్రం నలుగురు కుర్రవాళ్ళు. ఒక అమ్మాయి చుట్టూ నడిచే కథ. ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఓ అందమైన అమ్మాయి వల్ల నలుగురు యువకులు ఆకర్షితులవుతారు. ఐతే ఆమె ధ్యేయం వేరుగనుక ఈ నలుగురిలో ఎవ్వరినీ పెళ్ళాడదు. అనూహ్యమైన మలుపులు గల చిత్రం. వినూత్నమైన కథకోసం అవిరళమైన కృషిచేసే గోపాలరెడ్డి తదుపరి చిత్రం వంశీ ప్రతిభతో జూన్ 10 న ప్రారంభమవుతుంది. ప్రతి నెలా పక్షంరోజుల షూటింగ్‌తో మూడు నెలల్లో పూర్తవుతుంది. అన్నట్లు, గోపాల రెడ్డి మన ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి శిష్యుడు. ''నాకాడు హైస్కూలులో ఆయన మా లెక్కల మాస్టారు. నేను సైన్సులో ఎంత వస్తో లెక్కల్లో అంత లాస్ట్. అప్షనల్ మేథమాటిక్స్‌లో మరీను. అయినా, ఆయన బోధన ఎంతో గొప్పది. ఎటువంటి వీక్ స్టూడెంట్‌నయినా స్ట్రాంగ్‌గా చేసేవారు,'' అన్నారు గోపాలరెడ్డి ఆ రోజులు గుర్తుకు తెచ్చుకుంటూ ★


నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రాడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.




నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతికవిధానంతో తయారుచేయబడింది



అన్నిరకాల మందులు, పెటరినరి, కాస్మెటిక్స్, సరసమైన ధరలకు లభించును. విచ్చేయండి!

**వివేకా మెడికల్స్**

పొగతోట సెంటర్
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్: 27691 రెసి: 24861

## •• ఉత్తరక్రియలు



### అత్తిపల్లి బుజ్జమ్మగారు

కోవూరు

16-4-91 తేది మంగళవారం వేకువన
స్వర్గస్తురాలైనది.
వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ

**ఉత్తరక్రియలు**

2-5-91 తేది బేస్తవారం పెద్దకర్మ
కోవూరులో మా స్వగృహమున జరుగును.
కావున బంధుమిత్రులు తెలియగోరుతాము

| | | |
|---|---|---|
| కుమారుడు-కోడలు | : | ప్రభాకర్‌రెడ్డి - ప్రభావతమ్మ |
| కూతుళ్లు-అల్లుళ్లు | : | శ్యామలమ్మ-డా॥ పి. రఘురామరెడ్డి |
| | | ప్రమీలమ్మ-సి. సీతారామిరెడ్డి, Ag- M.Sc. |
| | | కమలమ్మ-డా॥ ఐ. రాజగోపాలరెడ్డి |

## •• సంస్మరణ



మా అభివృద్ధికి మూలకారకుడు

### కాటంరెడ్డి రామచంద్రారెడ్డిగారు

(పడుగుపాడు)

పరమపదించి 3-5-91 తేదికి

సంవత్సరం పూర్తవుతుంది. వారి

**ప్రధమ వర్థంతి**

సందర్భంలో శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కుమారులు: కాటంరెడ్డి సుందరరామిరెడ్డి, నగేష్‌రెడ్డి
సోదరులు: కాటంరెడ్డి వెంకట్రామరెడ్డి, చంద్రశేఖరరెడ్డి

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press-Nellore.